# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఖలీఫా హజ్రత్ అబూబక్ర్ సిద్ధీఖ్ (రజి) తఆలా అన్హు అభిమానపు సిటిలేని విశ్వాసభరిత సంఘటనల ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 28.10.2022 తేదీన - మస్జిద్ బైతుర్రహ్మాన్, మెరిల్యాండ్, అమెరికాలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్ - బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్ - ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ - సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. బద్రి అనుచరుల ప్రస్తావనలో భాగంగా హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహు తఆలా అన్హు చర్చ జరుగుతుండెను. ఇలాగే వారి (రజి) సద్గుణముల ప్రస్తావన చేయబడుతుండెను. వారి (రజి) కు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి స్థానమిచ్చేవారో తెలుపు కొన్ని కథనములు గలవు. మక్కా కాలములో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి రోజు ఒకసారి లేదా రెండు సార్లు అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహు తఆలా అన్హు గృహానికి వెళ్లే సత్కారము, ప్రాధాన్యత వారికి గలదు.

హజ్రత్ అమర్ బిన్ ఆస్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తనను జాతుస్సలాసిల్ యుద్ధములో సైన్యాధ్యాక్షుడిగా నియమించిరి. వారిట్లు తెలిపిరి. నేను వారి సల్లం వద్దకు వచ్చితిని. ప్రజలలో అందరికంటే మీకు ఎవరు ఇష్టము? అని నేను అడిగినాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆయిషా అని బదులిచ్చిరి. పరుషులలో ఎవరు ? అని నేను అడిగితిని. వారు సల్లం నీ తండ్రి అని చెప్పిరి. అనంతరం ఎవరు ? అని నేను మరల అడిగితిని. వారు సల్లం ఇట్లనిరి. ఉమర్ ఖత్తాబ్. వారు సల్లం ఇలాగే మరికొందరు పురుషులను ప్రస్తావించిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ సల్మా బిన్ అక్వ ఉల్లేఖించారు.. తర్వాత ఎవరైనా ప్రవక్త అవతరిస్తే తప్ప అబూబకర్ ప్రజలందరిలో ఉత్తములు, ఉన్నతులు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇట్లు ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా సమాజములో నుండి నా సమాజముపై అత్యంత దయామయుడు, కరుణామయుడు అబూబక్ర్.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ అబూ సయీద్ ఇట్లు ఉల్లేఖించారు. పై స్థాయిలో వున్నవారు పై స్థాయిలో ఏ విధంగా వుందురనగా క్రింది స్థాయిలో వున్నవారు పై స్థాయి వారిని ఇట్లు చూస్తారు. ఎలాగైతే మీరు ఉదయిస్తున్న నక్షత్రమును చూస్తారో అనగా ఆకాశములో వున్న నక్షత్రమును మీరు చూస్తారో. అబూబకర్, ఉమర్‌లు ఇలాగే పై స్థాయిలో వున్నారు. చాలా ఎత్తులో

వున్నటువంటి నక్షత్రమును చూసినట్లే మీరు వారిని చూస్తారు. వారిద్దరు ఎంతో ఉత్తములని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారని హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఉల్లేఖించారు. అబూబకర్ తప్ప మాపై ఎవరి ఉపాకారము లేదు కాని మేము దాని ప్రతిఫలము చెల్లించాము. అతని ఉపకారము మాపై వున్నది. అతనికి అల్లాహ్ తఆలా ప్రళయ దినమున ప్రతిఫలము చెల్లించును.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ చివరి అనారోగ్యములో ఇట్లనిరి. అబూబకర్ బిన్ అబూ ఖహాఫా కంటే ఎక్కువ తన ప్రాణము, ధనముతో నాకు సహకరించి, ఉత్తమముగా వ్యవహరించిన వారెవరు లేరు. నేను ప్రజలలోని ఎవరినైనా మిత్రునిగా చేసుకున్నచో అబూబకర్‌ను మిత్రునిగా చేసుకునే వాడిని. కాని ఇస్లాం మిత్రుత్వము అన్నిటికంటే గొప్పది. అబూబకర్ కిటిటి తప్ప ఈ మస్జిద్‌లో నా వైపు తెరుచుకుంటున్న కిటికీలన్నిటిని మూసివేయండి.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అబూబకర్ నాతో నేను వారితో వున్నాను. అబూబకర్ ఇహపరలోకములో నా సోదరులు. సునన్ తిర్మిజిలో ఒక కథనము గలదు. అనగా హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ అబూబకర్, హజ్రత్ ఉమర్ గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. వీరిద్దరు స్వర్గవాసులలో నాయకులు. అనగా సందేశహరులు, ప్రవక్తలలో తప్ప పెద్ద వయస్కులలో, చివరి కాలములోని స్వర్గవాసులలో కూడ.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇట్లు ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్లు, అన్సార్‌లలో తమ అనుచరుల వద్దకు వచ్చి కూర్చొని వుండేవారు. వారిలో హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి) కూడ వుండేవారు. వారిలో హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి) తప్ప మరెవ్వరు కూడ వారి (సల్లం)ను నేరుగా చూసేవారు కాదు. వారిద్దరు వారి సల్లంను చూసేవారు. వారు సల్లం వారిద్దరిని చూసేవారు. వారిద్దరు వారు సల్లంను చూసి హాస్యించేవారు. వారు సల్లం వారిద్దరిని చూసి హ్యాసించేవారు.

హజ్రత్ అబూబకర్ (రజి) తో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లన్నట్లు హజ్రత్ ఇబ్నె ఉమర్ ఉల్లేఖించారు. నువ్వు నీటి తొట్టె వద్ద నా స్నేహితుడవు, గుహలో నా సహచరునివి.

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రోజు బయటికి వచ్చి, మస్జిదులోకి ప్రవేశించిరి. హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి) ఇద్దరి లోని ఒకరు వారి కుడి వైపు వుండగా మరొకు ఎడమ వైపు వుండిరి. వారు సల్లం వారిద్దరి చేతులను పట్టుకొని వుండిరి. వారిట్లనిరి. మనము ఇలాగే ప్రళయ దినమున లేపబడుదుము. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హంతబ్ ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి) ను చూసి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. వీరిద్దరు చెవులు, కండ్లు. అనగా నా సమీప సహచరులు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) ఉల్లేఖించారు. ప్రతి ప్రవక్తకు ఆకాశమువారిలో ఇద్దరు మంత్రులు వుంటారు. భూ వాసులలో కూడ ఇద్దరు మంత్రులు వుంటారు. ఆకాశమువారిలోని నా ఇద్దరు మంత్రులు జిబ్రాయీల్, మీకాయీల్ కాగా భూ

వాసులలోని ఇద్దరు మంత్రులు అబూబకర్, ఉమర్‌లు. అనంతరం వారు సల్లం స్వర్గ శుభవార్త కూడ ఇచ్చిరి.

హజ్రత్ అనస్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ పర్వతమెక్కిరి. వారి సల్లం వెంట హజ్రత్ అబూబకర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి), హజ్రత్ ఉస్మాన్ (రజి) వుండిరి. అప్పుడది కంపించడం మొదలు పెట్టెను. వారు సల్లం ఇట్లనిరి. ఉహద్ ఆగుము. (అప్పుడు వారు సల్లం దానిపై తన పాదముతో తొక్కినట్లు నాకు గుర్తున్నది.) ఎందుకనగా నీపై ఒక ప్రవక్త, ఒక సిద్దీఖ్, ఇద్దరు అమరులు తప్ప మరెవరు లేరు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఒకసారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సమావేశములో స్వర్గము, దాని వరములను ప్రస్తావించిరి. అప్పుడు స్వర్గములో నేను కూడ మీతో వుండాలని దుఆ చేయగలరని అబూబకర్ వేడుకొనిరి. నువ్వు నాతోనే వుంటావని నేను ఆశిస్తున్నాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. అక్కడ వున్నటువంటి అనుచరులలో మరొకరు నేను కూడ స్వర్గములో మీ వెంట వుండాలని దుఆ చేయండని వేడుకొనెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ నిన్ను కరుణించుగాక! ముందుగా చెప్పిన వ్యక్తి ఇప్పటికే దుఆ పొందెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఒకమారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఫలానా పుణ్యము చేయువాడు స్వర్గములోని ఫలానా ద్వారము నుండి ప్రవేశించును. ఇలాగే ఫలానా పుణ్యము చేయువాడు ఫలానా ద్వారము గుండా ప్రవేశించును. వారు సల్లం ఇలాగే వివిధ పుణ్యములను ప్రస్తావిస్తు స్వర్గపు ఏడు ద్వారముల గుండా విభిన్న పుణ్యములు చేయువారు ప్రవేశింతురని తెలిపిరి. హజ్రత్ అబూబకర్ (రజి) ఇట్లు వేడుకొనిరి. అన్ని పుణ్యములను ఆచరిస్తున్న వ్యక్తితో ఎలా వ్యవహరించబడును. బదులుగా వారు సల్లం ఇట్లనిరి. అటువంటి వ్యక్తి స్వర్గపు ప్రతి ద్వారము నుండి పిలుపు అందుకొనును. ఓ అబూబకర్! నువ్వు వారిలోని వ్యక్తి అని నేను ఆశిస్తున్నాను.

హజ్రత్ అబూబకర్ (రజి) ప్రస్తావన ఇంకా కొనసాగునని తెలిపిన తర్వాత హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ కొందరు మృతల గురించి ప్రస్తావించి, పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని తెలుపుతు ఇట్లనిరి. ఇప్పుడు నేను కొందరు మృతుల గురించి ప్రస్తావింతును.

(1) గౌ॥ అబ్దుల్ బాసిత్ అమీర్ అహ్మదియ్య జమాఅత్ ఇండోనేషియా గారు 71 సం॥ల వయసులో అక్టోబర్ 8వ తేదీన మృతి చెందారు. انالللهوانااليهراجعون వీరు మౌల్వీ అబ్దుల్ వాహిద్ స్మాట్రీ గారి కుమారులు. జామిఅ అహ్మదియ్య రబ్వా నుండి షాహిద్ పట్టా పొందారు. అనంతరం తమ దేశమునకు తిరిగి వచ్చిరి. థాయ్‌ల్యాండ్‌లో ముబల్లిఘ్‌గా వారు నియమించబడిరి. థాయ్‌ల్యాండ్‌లో సేవలందించిన తర్వాత తిరిగి ఇండోనేషియా చేరుకొనిరి. అనంతరం చివరి శ్వాస వరకు ఇండోనేషియాలోనే చురుకుగా సేవలందించారు. వారు సుదీర్ఘ కాలము వరకు అమీర్ జమాఅతె అహ్మదియ్య ఇండోనేషియాగా సేవలందించారు. వారి సేవా కాలము 40 సం॥లు. వారి జ్ఞాపకార్థం భార్యతో పాటు ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలున్నారు. మృతులు జమాఅత్ పట్ల చాలా అభిమానము కలిగి వుండేవారు. జమాఅత్‌కు ప్రతి దానిపై ప్రాధాన్యతనిచ్చేవారు. మురబ్బీలను చాలా గౌరవించేవారు. మర్యాదగా, వినయముతో పనులు తీసుకునేవారు. జమాఅత్ వ్యవస్థతో పాటు ఖిలాఫత్‌ను ఎంతో ఆదరించేవారు.

జమాఅత్ ధనమును చాలా జాగ్రత్తగా చూసుకునేవారు. ఇండోనేషియా జమాఅత్ కొరకు ఆధ్యాత్మిక తండ్రిగా వుండిరి. శిక్షించినప్పుడు సంస్కరణ ఉద్దేశమే వుండేది. గత ఒక ససంవత్సరం నుండి అనారోగ్యముతో బాధపడుతుండిరి. అనారోగ్యములో కూడ వారు తమ విధులను విస్మరించలేదు. హుజూరె అన్వర్ మృతుని జమాఅత్ సేవలు, సద్గుణములను ప్రస్తావిస్తు ఇట్లు దుఆ చేసిరి. అల్లాహ్ తఆలా మృతుణ్ణి క్షమించుగాక! వారి లాంటి సేవకులను ఖిలాఫత్‌కు ఎల్లప్పుడు అందించును గాక!

(2) గౌ॥ జైనబ్ రమజాన్ సైఫ్ భర్త గౌ॥ యూసుఫ్ ఉస్మాన్ కాంబాలాయా గారు ముబల్లిఘ్ జమాఅత్ తన్జానియా గత కొద్ది రోజుల క్రితం 70 సం॥ల వయసులో మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون

(3) గౌ॥ హలీమా బేగం భర్త షేఖ్ అబ్దుల్ ఖాదిర్ దర్వేష్ ఖాదియాన్ గారు. మృతురాలు ఉపవాసము మరియు నమాజ్‌లకు కట్టుబడి వుండిరి. సహనము, కృతజ్ఞత భావము కలిగి వుండిరి. మంచి గుణవంతురాలు. ఆరోగ్యము సహకరించినంత వరకు ఖాదియాన్‌లో పిల్లలకు పవిత్ర ఖుర్ఆన్ బోధించేవారు. ఖిలాఫత్ పట్ల చాలా ప్రేమ వుండెను. వర్తమాన ఖలీఫా ఇచ్చిన ప్రతి పిలుపును ఆచరించేవారు. వీరు దర్వేషీ కాలమును చాలా ఓర్పు, కృతజ్ఞతతో గడిపిరి. మృతురాలు వసియ్యత్ చేసి వుండిరి. వారి కుమారులు షేఖ్ నాసిర్ వహీద్ గారు ప్రస్తుతం ఇంచార్జి అడ్మినిస్ట్రేటర్ నూర్ ఆసుపత్రి ఖాదియాన్‌గా సేవలందిస్తున్నారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలున్నారు. అందరు విదేశాలలో వున్నారు. అల్లాహ్ తఆలా మృతురాలితో కరుణ, క్షమాగుణముతో వ్యవహరించుగాక!

(4) గౌ॥ మేలే అనీసా అపీసా గారు గత కొద్ది రోజుల క్రితం 71 సం॥ల వయసులో మృతి చెందారు. انا للہ وانا الیہ راجعون మృతురాలు కేరీబాస్‌లో ప్రథమ అహ్మదీ ముస్లింగా నిలిచిరి. ఏదో ఒక విధంగా పవిత్ర ఖుర్ఆన్ అనువాదము వారికి లభించెను. దానిని చదివి వారు స్వయంగా విశ్వాసము ప్రకటించిరి. అనంతరం ముసుగు ధరించడం కూడ ప్రారంభించిరి. మృతురాలు చాలా పుణ్యవంతురాలు, ధైర్యశాలి, స్వాభిమానురాలు, మంచి గౌరవ వ్యక్తిత్వము కలిగిన అహ్మదీగా వుండిరి.

హుజూర్ మృతులందరి క్షమపాణ, స్థాయి అంతస్థులు పెరగుటకు దుఆ చేసిరి.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తగ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*